

వివేకానందనగర్ డివిజన్‌లో కుటుంబ సభ్యులతో కలిసి ఓటు వేసిన అనంతరం వేలికి ఉన్న సిరా గుర్తు చూపుతున్న ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ, చిత్రంలో మిత్రులు



జగద్గిరిగుట్టలో ఎన్నికల నిర్వహణను పరిశీలించిన సైబరాబాద్ సీపీ అవినాశ్‌మహంతి, బాలానగర్ జోన్ డీసీపీ శ్రీనివాస్‌రావు



మాతృశ్రీనగర్‌లో మొదటి సారి ఓటుహక్కు వినియోగించుకున్న యువకుడు



నానక్‌రాంగూడలోని పోలింగ్ కేంద్రంలో ఓటేసిన సినీనటుడు నరేశ్



ఓటు వేసిన అనంతరం వీల్ చైర్ ద్వారా పంపుతున్న సిబ్బంది



ఓటు హక్కును వినియోగించుకునేందుకు భార్యతో కలిసి గచ్చిబౌలిలోని ప్రభుత్వ పాఠశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ బూత్‌కు విచ్చేసిన సినీ హీరో నాని



కూకట్‌పల్లి శేషాద్రినగర్‌లో ఓటు హక్కును వినియోగించుకున్న ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు



కుత్బుల్లాపూర్ విలేజ్ సత్‌జ్ఞాన్ స్కూల్‌లో ఓటుహక్కును వినియోగించుకున్న ఎమ్మెల్యే కేపీ వివేకానంద్



శంభీపూర్ ప్రభుత్వ పాఠశాలలో ఓటు హక్కును వినియోగించుకున్న ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు

# ప్రశాంతంగా ముగిసిన పోలింగ్..

- ఉదయం 7 నుంచే బారులు తీరిన ఓటర్లు ..
- ఓటు హక్కును వినియోగించుకున్న ఎమ్మెల్యేలు కృష్ణారావు, గాంధీ, వివేకానంద్, ఎమ్మెల్సీలు శంభీపూర్ రాజు, నవీన్‌కుమార్, సినీ నటులు

కూకట్‌పల్లి, శేరిలింగంపల్లి, కుత్బుల్లాపూర్ జోన్ల బృందం, మే 13 : మల్కాజిగిరి, చేవెళ్ల పార్లమెంట్ పరిధిలోని కూకట్‌పల్లి, శేరిలింగంపల్లి, కుత్బుల్లాపూర్ నియోజకవర్గాల్లో పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. సోమవారం ఉదయం 7 నుంచి సాయంత్రం 6 గంటల వరకు ఓటింగ్ ప్రక్రియ కొనసాగింది. ఆయా ప్రాంతాల్లోని పోలింగ్ కేంద్రాల్లో ప్రజలు తమ ఓటుహక్కును వినియోగించుకున్నారు. పోలింగ్ ప్రారంభంతోనే ఓటుహక్కు వినియోగించుకునేందుకు ఓటర్లు బారులు తీరారు. పలు ప్రాంతాల్లో ఉదయం 7 గంటల నుంచి పోలింగ్ కేంద్రాలకు క్యూ కట్టారు. మధ్యాహ్నం తర్వాత చాలా ప్రాంతాల్లో పోలింగ్ మందకొడిగా సాగింది. పోలింగ్ కేం ద్రాల వద్ద రాజకీయ నేతల హడావిడి, ఓటర్ల సందడి నెలకొంది. తొలిసారి ఓటు హక్కును వినియోగించున్న యువతీ యువకులు ఉత్సాహంగా పో లింగ్ కేంద్రాలకు పరుగులు తీశారు. పోలింగ్ కేంద్రాలు, పరిసర ప్రాంతా ల్లో పోలీసు సిబ్బందితో పాటు కేంద్ర బలగాలతో భద్రతను ఏర్పాటు చేశారు. వృద్ధులు, వికలాంగుల కోసం ఎన్నికల సిబ్బంది వసతులను ఏర్పాటుచేసి ఓటుహక్కు వినియోగించేలా ఏర్పాట్లు చేశారు.

- ఎన్నికల్లో భాగంగా పలువురు సినీ, రాజకీయ ప్రముఖులు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఎమ్మెల్యేలు మాధవరం కృష్ణారావు, గాంధీ, కేపీ వివేకానంద్, ఎమ్మెల్సీలు శంభీపూర్ రాజు, నవీన్‌కుమార్‌లు, నానక్‌రాంగూడ ప్రభుత్వ పాఠశాలలో సినీనటుడు నరేశ్, ఖానామెట్‌లోని ప్రభుత్వ పాఠశాలలో సినీ నటుడు శ్రీనివాస్‌రెడ్డి తమ కుటుంబ సభ్యులతో కలిసి ఓటు హక్కును వినియోగించుకున్నారు.



శేరిలింగంపల్లి డివిజన్, కొండాపూర్ డివిజన్‌లోని మసీదుబండా కమ్యూనిటీ హాల్‌లోని పోలింగ్ కేంద్రంలో ఉదయం 8 గంటలకు ఓటేసేందుకు బారులుతీరిన ప్రజలు



ఓటు హక్కును వినియోగించుకున్న ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి, ఎమ్మెల్యే కృష్ణారావు



గచ్చిబౌలి డివిజన్‌లోని గౌలిదొడ్డి ప్రభుత్వ పాఠశాల పోలింగ్ కేంద్రంలో ఎండను సైతం లెక్కచేయకుండా బారులు తీరన ఓటర్లు



కూకట్‌పల్లి మలేషియన్ టౌన్‌షిప్ వద్ద ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రం వద్ద భర్తతో పద్మశ్రీ అవార్డు గ్రహీత, డాక్టర్ శోభరాజు...



ఖాజాగూడలో గచ్చిబౌలి మాజీ కార్పొరేటర్ కొమిరిశెట్టి సాయిబాబా..



కుత్బుల్లాపూర్‌లో ఓటర్ సరళిని తెలుసుకునేందుకు పోలింగ్‌సెంటర్లను సందర్శించడానికి వెళ్తున్న ఎమ్మెల్యే కేపీ వివేకానంద్, బీఆర్ఎస్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి



కూకట్‌పల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఓటు హక్కును వినియోగించుకున్న ఎమ్మెల్సీ కుర్మయ్యగారి నవీన్‌కుమార్



ఆల్విన్ కాలనీ డివిజన్, హెచ్‌ఎంటీ శాతవాహనలో కవలలు దీపిక , దీక్షలు..



హైదర్‌నగర్ కార్పొరేటర్ శ్రీనివాస్‌రావు..



ఓల్డ్ బోయిన్‌పల్లిలో కార్పొరేటర్ నర్సింహయాదవ్..



బాలానగర్‌లో కుటుంబ సమేతంగా ఓటు హక్కును వినియోగించుకున్న కార్పొరేటర్ రవీందర్‌రెడ్డి



ఫతేనగర్‌లో ఓటు హక్కును వినియోగించుకున్న కార్పొరేటర్ సతీశ్‌గౌడ్

## కూకట్‌పల్లి నియోజకవర్గంలో పోలింగ్ సరళి..

కేపీహెచ్‌బీ కాలనీ, మే 13 : మల్కాజిగిరి పార్లమెంట్ పరిధిలోని కూకట్‌పల్లి నియోజకవర్గంలో సుమారు 46 శాతం పోలింగ్ నమోదైంది. కూకట్‌పల్లి నియోజకవర్గంలో తుది ఓటరు జాబితా ప్రకారం 4,82,056 మంది ఓటర్లు ఉండగా... 2,51,424 మంది పురుషులు, 2,30,506 మంది స్త్రీలు, 126 మంది ఇతరులు ఉన్నారు. నియోజకవర్గంలోని 417 పోలింగ్ కేంద్రాల్లో ఓటర్లు ఓటు హక్కును వినియోగించుకున్నారు. గత అసెంబ్లీ ఎన్నికలలో 53 శాతం ఓటింగ్ నమోదు కాగా... పార్లమెంట్ ఎన్నికలకు వచ్చేసరిగా భారీగా పోలింగ్ శాతం తగ్గింది. సోమవారం ఉదయం 7 గంటలకు పోలింగ్ ప్రక్రియ ప్రారంభం కాగా అక్కడక్కడా ఈవీఎంలు మొరాయించాయి. వెంటనే సంబంధిత అధికారులు స్పందించి ఈవీఎంలను మార్చి ఎన్నికల ప్రక్రియ సజావుగా సాగేలా చేశారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు ఓటర్ల నుంచి స్పందన అంతంతం మాత్రంగానే కనిపించింది. కొన్నిచోట్ల స్థానికంగా నివసిస్తున్న వారి ఓట్లు జాబితాలో లేకపోవడంతో నిరాశగా వెనుదిరిగారు. అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పోలీసులు అన్ని చర్యలు తీసుకున్నారు.



కూకట్‌పల్లిలో పోలింగ్ బూత్ వద్ద ఓటర్లకు స్లిప్‌లు పంపిణీ చేస్తున్న కార్పొరేటర్ సత్యనారాయణ, బీఆర్ఎస్ నేతలు

## శేరిలింగంపల్లి నియోజకవర్గంలో ..



శేరిలింగంపల్లి డివిజన్, ఆరంభటౌన్ షిప్‌లో పోలింగ్ కేంద్రాల వద్ద పర్యటిస్తున్న ఎమ్మెల్యే గాంధీ

మియాపూర్ , మే 13 : శేరిలింగంపల్లి అసెంబ్లీ నియోజకవర్గంలో పోలింగ్ ప్రక్రియ ప్రశాంతంగా ముగిసింది. నియోజకవర్గంలో సోమవారం ఉదయం మాక్ పోలింగ్ అనంతరం 633 పోలింగ్ కేంద్రాల్లో పోలింగ్ ప్రారంభమైంది. నియోజకవర్గంలోని హెచ్‌ఎంటీ హిల్స్ కమ్యూనిటీ హాల్‌లో సాంకేతిక లోపంతో ఈవీఎంలు మొరాయించటంతో అరగంట ఆలస్యంగా పోలింగ్ ప్రారంభమైంది. మరో కేంద్రంలో వీవీ ప్యాట్‌లు మొరాయించటంతో వాటన్నింటినీ అప్పటికప్పుడు మార్చారు. ఉదయం 10 గంటల లోపు ఓటర్లతో కేంద్రాలు సందడిగా ఉన్నప్పటికీ తదుపరి నెమ్మదిగా పోలింగ్ కొనసాగింది. నియోజకవర్గ ఏఆర్‌వో స్నేహ శబరీష్ డీఆర్‌సీ కేంద్రంలోనే ఉండి పోలింగ్ సరళిని సమీక్షించారు. కాగా శేరిలింగంపల్లి ని యోజకవర్గంలో ఉదయం 7-9 గంటల లోపు 43,179 మంది తమ ఓటు హక్కును వినియోగించుకోగా 5.77 శాతం , 9-11 గంటల వరకు 1,25,020 మంది ఓటు వేయగా ...16.49 శాతం, మధ్యాహ్నం 11-1 వరకు 2,08,422 ఓటర్లు ఓటు వేయగా. 27.49 శాతం , 1-3 గంటల వరకు 2,61,886 మంది ఓటు వేయగా 35.55 శాతం, 3-5 గంటల వరకు 3,15,560 మంది ఓటు వేయగా 41.63 ఓటింగ్ శాతం నమోదైంది. సాయంత్రం 6 గంటలలోపు క్యూ లైన్లో ఉన్న ఓటర్లకు ఓటు వేసేందుకు అధికారులు అవకాశం కల్పించారు.

## కుత్బు ల్లాపూర్ నియోజకవర్గంలో ..

కుత్బుల్లాపూర్/దుండిగల్/జగద్గిరిగుట్ట, మే 13: పార్లమెంట్ ఎన్నికల ఓటింగ్ ప్రక్రి య కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో ప్రశాంతంగా ముగిసింది. ఉదయం నుండి మధ్యా హ్నం వరకు పోలింగ్ బూత్‌ల్లో ఓటింగ్ శాతం మందకొడిగా సాగడంతో సాయంత్రం 4 గంటల తర్వాత ఓటర్లు అత్యధిక సంఖ్యలో సెంటర్లకు చేరుకొని ఓటు వేయడం కన్పించింది. దాదాపుగా స్లమ్ ఏరియాల్లోనే అత్యధికంగా ఓటర్లు తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకున్నారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో 592 పోలింగ్ సెంటర్లలో ఓటర్లు తమ ఓటును సద్వినియోగం చేసుకున్నారు. ఉదయం నుండి సాగిన ఓటింగ్ సరళిని పరిశీలిస్తే ఉదయం 9 గంటల వరకు 7.30 శాతం ఓటింగ్ నమోదు కాగా మధ్యా హ్నం 1 గంట వరకు 28.36 శాతం, 3 గం టల వరకు 35.10 శాతం, సాయంత్రం 5 గంటల వరకు 48.20 శాతం, సాయంత్రం 6 గంటల వరకు 49.10 శాతం పోల్ అయ్యింది. కుత్బుల్లాపూర్-గాజులరామారం జంట సర్కిళ్లతోపాటు కొంపల్లి, దుండిగల్ మున్సిపాలిటీతోపాటు నిజాంపే ట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఏర్పాటు చేసిన పోలింగ్ సెంటర్లలో ఓటర్లకు పూర్తిస్థాయిలో మౌలిక వసతులు కల్పించడంతో ప్రశాంతమైన వాతావరణంలో ఎన్నికలు ముగిశాయి. కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ కుత్బుల్లాపూర్ విలేజ్ సత్‌జ్ఞాన్ స్కూల్‌లో, ఉమ్మడి రంగారెడ్డి జిల్లా ఎమ్మెల్సీ, బీఆర్ఎస్ పార్టీ మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు శంభీపూర్‌రా జు దుండిగల్ మున్సిపాలిటీ పరిధిలో శంభీపూర్‌లోని ప్రభుత్వ పాఠశాలలో తమ ఓటు ను వినియోగించుకున్నారు. బీఆర్ఎస్ మ ల్కాజిగిరి పార్లమెంట్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి, ఎమ్మెల్యే కేపీ వివేకానంద్‌తో పాటు తదితరులు కుత్బుల్లాపూర్‌లో జరుగుతున్న ఓటింగ్ ప్రక్రియను పరిశీలించారు. జగద్గిరిగుట్ట మగ్ధుంనగర్ చైతన్యవిజ్ఞాన్ స్కూల్ పోలింగ్ కేంద్రాన్ని సైబరాబాద్ సీపీ అవినాశ్ మహంతి,బాలానగర్ డీసీపీ శ్రీనివాస్ రావు, ఏసీపీ హనుమంతరావులు పరిశీలించారు.

## ఓటర్లకు కృతజ్ఞతలు

**- ఎమ్మెల్యే మాధవరం**

కేపీహెచ్‌బీ కాలనీ, మే 13 : మల్కాజిగిరి పార్లమెంట్ పరిధిలోని కూకట్‌పల్లి నియోజకవర్గంలో ఓటు హక్కును వినియోగించుకున్న ఓటర్లందరికీ ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు కృతజ్ఞతలు తెలిపారు. పార్లమెంట్ ఎన్నికల తేదీనుంచి పోలింగ్ ప్రక్రియ ముగిసేవరకు బీఆర్ఎస్ గెలుపు కోసం కష్టపడి పనిచేసిన కార్పొరేటర్లు, డివిజన్ల అధ్యక్ష కార్యదర్శులు, బీఆర్ఎస్ అనుబంధ కమిటీల సభ్యులు, నాయకులు, కార్యకర్తలందరికీ కృతజ్ఞతలు తెలిపారు. మల్కాజిగిరి పార్లమెంట్‌లో బీఆర్ఎస్ అభ్యర్థి భారీ మెజార్టీతో విజయం సాధించడం ఖాయమన్నారు. ఓటు హక్కును వినియోగించుకుని.. ఆశీర్వదించిన ప్రతి ఒక్కరికీ పేరుపేరున ధన్యవాదాలు తెలిపారు.

## బీఆర్ఎస్ హ్యాట్రిక్ విజయం తథ్యం

**ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ**


మియాపూర్ , మే 13 : చేవెళ్ల పార్లమెంట్ స్థానంలో బీఆర్ఎస్ హ్యాట్రిక్ విజయం తథ్యమని ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ అన్నారు. జూన్ 3న విజయోత్సవ సంబురాలు నిర్వహిస్తామని ఆశాభావం వ్యక్తం చేశారు. ఓటు హక్కును వినియోగించుకున్న అనంతరం ఆయన..వివేకానందనగర్, హైదర్‌నగర్, ఆల్విన్ కాలనీ, చందానగర్, కొండాపూర్, మియాపూర్ , హఫీజ్‌పేట్, శేరిలింగంపల్లి, గచ్చిబౌలి, మాదాపూర్ డివిజన్‌లలోని పలు పోలింగ్ కేంద్రాల్లో ఎమ్మెల్యే ఓటింగ్ సరళిని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఓటింగ్ శాతం పెంపుపై అధికారులతోపాటు పార్టీ పరంగా తాము సైతం ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించామని, అయినా కొంత నెమ్మదించిందన్నారు. పార్టీ తొలి సీఎం కేసీఆర్ పట్ల విశేష ఆదరణ ఉన్నదని, ఓటర్లు తమ అభ్యర్థిని సంపూర్ణంగా ఆశీర్వదించినట్లు ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. కాగా బల్దియా స్టాండింగ్ కౌన్సిల్ సభ్యుడు, మియాపూర్ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ మియాపూర్ డివిజన్‌లో, హైదర్‌నగర్ కార్పొరేటర్ నార్నె శ్రీనివాస్‌రావు, ఆల్విన్ కాలనీ డివిజన్‌లో కార్పొరేటర్ వెంకటేశ్ గౌడ్ తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఎంసీపీఐ(యు) అభ్యర్థి సుధాకర్ మియాపూర్ ఎంఏ నగర్‌లో, సోషల్ జస్టిస్ పార్టీ ఎంపీ అభ్యర్థి, ఐటీ ఇంజినీర్ కటకం ఫణి ప్రసాద్ నల్లగండ్లలో తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జి జగదీశ్వర్ గౌడ్ నల్లగండ్లతో తన ఓటు హక్కును వినియోగించుకున్నారు.

## కూకట్‌పల్లి రైతుబజార్‌లో కూరగాయల ధరలు

కేపీహెచ్‌బీ కాలనీ, మే 13 : కూకట్‌పల్లి (కేపీహెచ్‌బీ కాలనీ) రైతుబజార్‌లో సోమవారం కూరగాయల ధరలు (కేజీ-రూపాయలు) కింది విధంగా ఉన్నాయి.

టమాట కిలో రూ.17, వంకాయ 23, బెండకాయ 40, పచ్చిమిర్చి 50, బజ్జి మిర్చి 45, కాకరకాయ 35, బీరకాయ 35, క్యాబేజీ 18, ఫ్రెంచ్ బీన్స్ 85, క్యారెట్ 40, కాలీఫ్లవర్ 18, దొండ 28, చిక్కుడు 55, గోరుచిక్కుడు 28, బీట్‌రూట్ 19, క్యాప్సికం 47, ఆలుగడ్డ 31, కీరా 19, దోసకాయ 15, సొరకాయ 9, పొట్లకాయ (1) 18, కందగడ్డ 70, ఉల్లిపొరక 55, ఉల్లిగడ్డ 22, మామిడికాయ(1) 10 నుంచి 15, అరటికాయ(1) 7 నుంచి 8, చామగడ్డ 40, ముల్లంగి (1) 4 నుంచి 5, మొరంగడ్డ 28, గుమ్మడికాయ 35, నిమ్మకాయలు(12) 65 నుంచి 75, మునగకాయ(1) 4 నుంచి 5, పచ్చి బఠానీ -, పొప్పడికాయ 40, పుట్ట గొడుగులు (200గ్రా.) 40, ఎండు మిర్చి 220, అల్లం 180, వెల్లుల్లి 240, చింతపండు 120, పండు మిర్చి 80గా ఉన్నాయి. ఈ ధరలు నేటి ఉదయం 9.30 గంటల వరకు రైతుబజార్‌లో అమలులో ఉంటాయని ఎస్టేట్ ఆఫీసర్ సుధాకర్ తెలిపారు.

# ఎన్నికల చిత్రాలు..



హైదర్‌నగర్ డివిజన్ నిజాంపేట రోడ్డులోని సంఘమిత్ర పాఠశాలలో క్యూ లైన్లో ఓటర్లు



మియాపూర్ మయూరీనగర్‌లో క్యూ లైన్లో ఓటర్లు..



ఓటు హక్కు వినియోగించుకున్న చందానగర్ కార్పొరేటర్ మంజుల రఘునాథరెడ్డి దంపతులు



కుత్బుల్లాపూర్‌లో బీఆర్ఎస్ నాయకులు జాలిగం రాకేశ్, సాయి కిరణ్, సత్యనారాయణ



కేపీహెచ్‌బీ కాలనీలో యువతి అభిజ్ఞ..



ఓటు హక్కును వినియోగించుకున్న కొండాపూర్ కార్పొరేటర్ హమీద్ పటేల్, కుమారుడు ఆదిల్ పటేల్‌లు



కేపీహెచ్‌బీ కాలనీ 9వ ఫేజ్‌లో ఓటు హక్కును వినియోగించుకున్న కార్పొరేటర్ మందడి శ్రీనివాస్‌రావు



మూసాపేటలో కార్పొరేటర్ పగుడాల శిరీషాబాబూరావు..



కూకట్‌పల్లిలో కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణ..



కుటుంబ సభ్యులతో కలిసి ఓటువేసిన శేరిలింగంపల్లి కార్పొరేటర్ నాగేందర్



మియాపూర్ డివిజన్‌లో కార్పొరేటర్ శ్రీకాంత్..



మియాపూర్ ప్రభుత్వ పాఠశాలలో ఓటర్లకు స్లిప్పులు అందిస్తున్న జీహెచ్‌ఎంసీ సిబ్బంది



నల్లగండ్లలో భార్య భవానీతో కలిసి ఓటు వేసిన ఐటీ ఇంజినీర్ , సోషల్ జస్టిస్ పార్టీ చేవెళ్ల అభ్యర్థి కటకం ఫణిప్రసాద్



దయార్‌గూడలో ఓటు హక్కు వివియెగించుక్కు బీఆర్ఎస్ ఎస్సీసెల్ విభాగం అధ్యక్షుడు బొట్టు విష్ణు



కూకట్‌పల్లిలో పట్టభద్రుల జేఏసీ గౌరవ అధ్యక్షుడు పాండురంగారావు..



కూకట్‌పల్లిలో వడ్డేపల్లి రాజేశ్వర్‌రావు..